# జోరుగా ఎన్నికల ప్రచారం

- ఊపందుకున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి ప్రచారం
- జగనన్న సంక్షేమ పథకాలకు జై కొడుతున్న ప్రజలు
- జనసేన అభ్యర్థి ప్రచారంలో కనిపించని తెలుగు తమ్ముళ్లు
- పోలవరం సీటు మార్చాలంటూ టీడీపీ వర్గీయుల ఆందోళన

బుట్టాయగూడెం: పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి ఎన్నికలు ప్రచారం అన్ని మండలాల్లో ముమ్మరంగా సాగుతోంది. పార్టీ అభ్యర్థి రాజ్యలక్ష్మి ప్రచారానికి ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అందాయి. మండల కేంద్రాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే రైతులకు ఆర్‌బీకేల ద్వారా ఎరువులు, మందులు, విత్తనాలు దళారుల ప్రమేయం లేకుండా అందుతున్నాయి. అమ్మ ఒడి, రైతుభరోసా, జగనన్న విద్యా దీవెన, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ, ఉన్నతి, ఆసరా వంటి పథకాలు ప్రజలకు నేరుగా అందడంతో ప్రచారంలో ఏ ఇంటికి వెళ్లినా స్వచ్ఛందంగా ప్రజలు వైఎస్సార్ సీపీ పాలనపై హర్షం వ్యక్త చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తామని చెప్తున్నారు. అభ్యర్థి రాజ్యలక్ష్మి ఇంటింటికీ ప్రచారం చేయడంతో పాటు వరుస సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.

**అన్నీ తానై ఎమ్మెల్యే బాలరాజు ప్రచారం**

పోలవరం నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపొందిన ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఈ సారి ఎన్నికల్లో తన భార్య రాజ్యలక్ష్మికి పోలవరం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా టికెట్టు కేటాయించడంతో ఆమె గెలుపునకు బాలరాజు అన్నీ తానై ప్రచారంలో పాల్గొంటూ నడిపిస్తున్నారు. గతంలో తన గెలుపునకు దోహదపడిన వ్యూహాలను అమలు చేస్తూ అన్ని మండలాల్లో ఫ్యాన్ గాలి స్పీడ్ పెంచేలా కృషి చేస్తున్నారు.


రాగప్పగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి

**ప్రచారానికి తెలుగు తమ్ముళ్లు దూరం**

పోలవరం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య పొత్తు కుదిరినా సీట్ల పంపకం, అభ్యర్థుల ఎంపిక పూర్తయినా నియోజకవర్గంలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య సఖ్యత కుదరలేదు. జనసేనకు పోలవరం టికెట్టు కేటాయించడంతో టీడీపీ, బీజేపీ క్యాడర్ సహకరించడం లేదు. అక్కడక్కడ కొంత మంది టీడీపీ నాయకులు కలిసి ఫొటోలకు ఫోజులిచ్చినా తరు వాత ఎవ్వరికి వారే యమునా తీరే అన్నట్టు ఉంది.

**బొరగం వర్గీయుల ఆందోళన**

పోలవరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా చిర్రి బాలరాజును జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. కూటమి అభ్యర్థి ప్రచారం ప్రారంభించినా టీడీపీ నాయకులు దూరంగా ఉంటున్నారు. జనసేన అభ్యర్థిని మార్చాలంటూ తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో బస్సు యాత్రలో పాల్గొన్న టీడీపీ అధినేత చంద్రబాబు కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు వర్గీయులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. టీడీపీ నేత బొరగం శ్రీనువాసులు వర్గీయులు ఉద్యమ బాట పట్టారు. పోలవరం టికెట్టు జనసేనకు కేటాయించిన సమయంలో టీడీపీకి చెందిన మొడియం సూర్యచంద్రం జనసేనలోకి చేరి కూటమి అభ్య ర్థిగా పోటీలో ఉంటారని ప్రచారం సాగింది. ఆ సమయంలో టీడీపీ పోలవరం ఇన్‌చార్జి బొరగం శ్రీనువాసులు, జనసేన ఇన్‌చార్జి చిర్రి బాలరాజు ఇద్దరిలో ఎవ్వరికి ఇచ్చినా కలిసి పని చేస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో జనసేనకు కూటమి అభ్యర్థిని ప్రకటించింది. అనంతరం కూటమి అభ్యర్థిని మార్చాలంటూ టీడీపీ నాయకులు ఆందోళకు దిగారు. కూటమి పొత్తులు కుదిరేటట్టు కనిపించడం లేదు. మరో పక్క వైఎస్సార్ సీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి మూడు నెలలుగా నియోజకవర్గంలోని 7 మండలాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు.

# దేశం గర్వించే నేత బాబూ జగ్జీవన్‌రామ్

- చింతలపూడి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు
- దేశానికి ఎనలేని సేవలు అందించిన జగ్జీవన్‌రామ్ :ఎమ్మెల్యే బాలరాజు

లింగపాలెం : దేశం గర్వించే నేత బాబూ జగ్జీవన్‌రామ్ అని దళితుల అభ్యున్నతికి, దేశ ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివని చింతలపూడి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. కలరాయనగూడెంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కె విజయరాజు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా కె విజయరాజు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. కలరాయనగూడెం సర్పంచ్ చలగుళ్ల రవిబాబు, మండల వైస్ ఎంపీపీ మట్టా సురేష్, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటివరప్రసాద్,మండల వైసీపీ అధ్యక్షులు కొఠారి మోహన్, మండల బూత్ కమిటీ కన్వీనర్ ఉప్పలపాటి గోపీ, జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ నూతలపాటి శ్రీను, నాయకులు సీహెచ్ సూరిబాబు, యంసుమన్ పాల్గొన్నారు.

● ధర్మాజీగూడెం కొత్తబస్టాండ్ వద్ద బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు లింగపాలెం మండల స్థాయి ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పరసా సత్తిరాజు, సుగుణరావు, బోస్ పాల్గొన్నార.

**ఆదర్శనీయుడు జగ్జీవన్‌రామ్**

టి.నరసాపురం: బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి ఎనలేని సేవలు అందించారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కొనియాడారు. మండలంలోని కె.జగ్గవరంలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ జీవన మార్గం ఆదర్శనీయమని బాలరాజు అన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనురాజు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, సర్పంచ్ తడికలపూడి శివమాధవి కిషోర్, ఎంపీటీసీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


కలరాయినగూడెంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కె.విజయరాజు

**ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి**

చింతలపూడి: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ వద్దనున్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పలువురు దళిత సంఘాల నేతలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, బీసీ సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రగడవరం, రాఘవాపురం, యర్రగుంటపల్లి , ఉర్లగూడెంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆతుకూరి సుబ్బారావు, బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్ లెనిన్‌బాబు, యు ఉమామహేశ్వరరావు, కొప్పుల నాగేశ్వరరావు, గంధం చంటి, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఎం దుర్గారావు, కాశేశ్వరరావు, కిరణ్‌బాబు, కె ఏలియ, ప్రభాకర్, చిల్లపల్లి శివకుమార్, సిహెచ్ నరేంద్రరాజు, జైపాల్, జి ముత్తయ్య పాల్గొన్నారు. ఎంఆర్‌పీఎస్, జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలో యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బోసుబొమ్మ సెంటర్, ఫైర్ స్టేషన్ సెంటర్లలో మానవహారంగా ఏర్పడి సంబరాలు చేసుకున్నారు.


కె.జగ్గవరంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

**జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా పయనించాలి**

జంగారెడ్డిగూడెం రూరల్: బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించాలని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి జెడ్పీటీసీ బాబ్జి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ దుర్గారావు పాల్గొన్నారు. అలాగే జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె. విజయ్ ప్రసాద్ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఘనంగా సమతా దివస్**

కొయ్యలగూడెం: బాబుజగ్జీవన్ రామ్ 116 జయంతిని కొయ్యలగూడెంలోని కొవ్వూరు రోడ్డులో శుక్రవారం నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఆయన సేవలను కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని సమతా దివస్‌గా జరుపుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఏలేటి భాస్కర్, ముప్పిడి చినబాబు, బొబ్బర చిట్టిబాబు, బి.రమేష్, పాతకాకుల రత్న రాజు, పులపాకుల దుర్గారావు, ఊసల రాజేష్, బి రమేష్ పాల్గొన్నారు.

**జంగారెడ్డిగూడెంలో..**

జంగారెడ్డిగూడెం: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక ఏలూరు రోడ్డులో ఆయన విగ్రహానికి శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు కె.విఘ్నేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పురపాలక సంఘం పారిశుధ్య విభాగం అధ్యక్షుడు కొత్తూరి నాగేశ్వరావు, కార్యదర్శి బొక్కా శ్రీనివాస్, రేలంగి నాగరాజు, పితాని సురేష్, కొత్తూరి శ్రీను, ముప్పిడి శ్రీను, కలపాల యేసు పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెం జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

**ఘన నివాళులు**

జంగారెడ్డిగూడెం: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ చరిత్ర ఉన్నంత వరకు గుర్తుండిపోతారని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ పరిశీలకుడు జెట్టి గురునాధరావు అన్నారు. జంగారెడ్డిగూడెంలో బాబూజగ్జీవన్ రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏలూరు రోడ్డులో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్లు పీపీఎన్ చంద్రరావు, నేకూరి కిషోర్, చిప్పాడ వెంకన్న, ముప్పిడి శ్రీను, బత్తిన చిన్న పాల్గొన్నారు.

**కామవరపుకోట మండలంలో..**

కామవరపుకోట: మండలంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వీరిశెట్టిగూడెంలో సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, జెడ్పీటీసీ కడిమి రమేష్, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు శ్రీనివాస్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ రమేష్ జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు.

## అన్ని వర్గాలనూ ఆదుకున్న నేత జగన్

టి.నరసాపురం: అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, వైఎస్సార్ సీపీ అభ్యర్థిని తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని తెడ్లం గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెడ్లం పంచాయతీ శ్రీరామవరం బీసీ కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యకు, వైద్యానికి పెద్దపీట వేసిందని వివరించారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా గాంధీజీ కన్న కలలను సాకారం చేశారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనురాజు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, ఎంపీటీసీ బండి సుబ్బారావు, గాది నరసింహారెడ్డి, దేవరపల్లి ముత్తయ్య, భాస్కర్‌రెడ్డి, బట్టు రాంబాబు, కొర్రప్రోలు రవిచంద్రశేఖర్‌రెడ్డి, బొంతు అంజిబాబు, రాజుపోతేపల్లి సర్పంచ్ బొంతు రమాదేవి, ఆలూరి నందకుమార్, మొరవనేని అనిల్‌కుమార్, బోళ్ల రంగారావు, మునేశ్వరరావు, దారా రామకృష్ణ, పొడేటి రవితేజ, మానికల శివ, కాసాని లక్ష్మణ్ పాల్గొన్నారు.

**కొవ్వాసి నారాయణ మృతికి సంతాపం**

తెడ్లం గ్రామంలో ప్రచారం జరుగుతున్న సమయంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు, అచ్చియ్యపాలెం సొసైటీ చైర్మన్ కొవ్వాసి నారాయణ ఆకస్మిక మృతి విషయం తెలియగానే ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ నారాయణ ఆకస్మిక మృతి దురదృష్టకరమని పేర్కొన్నారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా, సొసైటీ అధ్యక్షుడిగా పార్టీకి, ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. నారాయణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ తరుపున నివాళులర్పించారు. నారాయణ మృతదేహానికి నివాళులర్పించేందుకు తరలివెళ్లారు.


కొవ్వాసి నారాయణ మృతికి సంతాపాన్ని తెలియజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, తెల్లం రాజ్యలక్ష్మి

## వైఎస్సార్ సీపీ పాలనలోనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి

ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత సోదరుడు జొన్నకూటి విజయ్‌కుమార్, రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ సతీమణి రాధిక అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వారు బుట్టాయిగూడెంలో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎస్సీ కాలనీలోని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ కేతా సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ కొప్పిశెట్టి గంగ, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మల్లెపూడి నాగమణి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల విజయ్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ భాషా, మామిడిశెట్టి రాంబాబు, బెజవాడ నాగేశ్వరరావు, చింతపల్లి వీరకుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, దాసరి రాంబాబు, గోపాలపురం నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ ఆచంట సురేష్ కుక్కల నాగరాజు, గుర్రాల లక్ష్మణ్, బొండాడ వెంకన్న బాబు, జిత్తుక శ్రీను, జంగా వెంకట కృష్ణారెడ్డి, దాసరి ఏసు రత్నం, కొడుదుల ప్రసాద్, ముల్లంగి ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.


బుట్టాయిగూడెంలో మహిళకు వైఎస్సార్ సీపీ కరపత్రాన్ని అందిస్తున్న పార్టీ నేతలు

## చెక్‌పోస్టుల్లో పక్కాగా తనిఖీ చేయాలి

కామవరపుకోట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీ పక్కాగా చేపట్టాలని కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కామవరపుకోట కొత్తూరు ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టును, రికార్డులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ బృందాలతో కలిసి స్వయంగా పరిశీలించారు. తనిఖీల ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సీజ్ చేసిన వస్తువులు, నగదుకు సరైన రసీదు అందించాలన్నారు. 46 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 10 సర్వేలెన్స్ టీంలను రాష్ట్ర సరిహద్దుల వద్ద, మరో 28 సర్వేలెన్స్ టీంలను ఇతర ప్రాంతాల్లో, 24 వీడియో సర్వేలెన్స్ టీంలను ఏర్పాటు చేశామన్నారు.


కామవరపుకోట చెక్‌పోస్ట్ వద్ద సిబ్బందితో కలిసి, తనిఖీ నిర్వహిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

## ఘనంగా దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ

కొయ్యలగూడెం: శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కన్నాపురం రోడ్డులోని నూతనంగా పునర్నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహంతో పాటు, విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్య, ఆంజనేయ విగ్రహాలు, లింగరూపమైన మల్లికార్జున స్వామిని విగ్రహాలను, ధ్వజ స్తంభాన్ని ఉదయం 7.38 గంటలకు ఏక కాలంలో ప్రతిష్ఠించారు. బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి శివానంద శర్మ నేతృత్వంలో అర్చకులు దేసీ తారాం, శివకుమార్, సుబ్రహ్మణ్య శర్మలు అర్చకత్వం నిర్వహించారు. పాలక మండలి అధ్యక్షుడు మంతెన సోమరాజు, ఉమాదేవి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తెల్లం రాజ్యలక్ష్మి హాజరై పూజలు నిర్వహించారు.


ఆలయం ముందు ప్రతిష్ఠిస్తున్న ధ్వజ స్తంభం

### క్లుప్తంగా

## విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం అందజేత



విద్యార్థులకు ప్రోత్సాహక చెక్కులను అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

జంగారెడ్డిగూడెం: చిన్నారుల విద్యా ప్రగతికి రోటరీ ద్వారా అందిస్తున్న సేవలకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని రోటరీ అధ్యక్షుడు రొంగల దేవీప్రసాద్, కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్ అన్నారు. జంగారెడ్డిగూడెంలో ముగ్గురు విద్యార్థులకు శుక్రవారం విద్యా ప్రోత్సాహకం అందించారు. దాతలు డాక్టర్ సంజీవరావు, వంశీకృష్ణ తన తండ్రి కొమ్మోజు చిరంజీవి జ్ఞాపకార్థం విద్యా ప్రోత్సాహకం అందించారన్నారు. గుమ్మ సాయి గోపీ పూర్ణిమకు రూ.20వేలు, కటాడ తనీష్‌కుమార్, బండారు తేజస్వర్‌కు రూ. 15వేలు చొప్పున మొత్తం రూ. 50వేలు అందించినట్లు చెప్పారు. దాకారపు కృష్ణ , చామర్తి శ్రీరాములు, కొమ్ముకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పసుపు కొమ్ములతో ముత్యాలమ్మకు పూజలు


జంగారెడ్డిగూడెం ముత్యాలమ్మకు పసుపు కొమ్ములతో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ముత్యాలమ్మవారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కొలువైన అనంతేశ్వరస్వామి, ముత్యాలమ్మ అమ్మవారికి తొమ్మిది రకాల ఫలరసాలతో ప్రత్యేక అభిషేక పూజలు అర్చకులు నిర్వహించారు. అమ్మవారికి పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజను ఆలయ కమిటీ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రంజాన్ మూడవ జాగరణ రాత్రి పూర్తి

కొయ్యలగూడెం: రంజాన్ నెల మాస సందర్భంగా ముస్లింలు ప్రత్యేకంగా జాగరణ రాత్రుల్లో పాల్గొంటారు. దీనిలో భాగంగా నాలుగవ తేదీ రాత్రితో మూడవ జాగరణ రాత్రిని ముస్లింలు పూర్తి చేసుకున్నారు. రంజాన్ నెల మాసంలో ఐదు జాగరణ రాత్రులు ఎంతో ప్రాధాన్యమైనవని దిప్పకాయలపాడు మసీదులో ఇమామ్ పేర్కొన్నారు. నాలుగు, ఐదు జాగరణ రాత్రులు ఈనెల 6, 8వ తేదీన నిర్వహిస్తామన్నారు. కొయ్యలగూడెం, వేదాంతపురం, కన్నాపురం, బయ్యన్నగూడెం, యర్రంపేట, రాజవరం మసీదులలో రాత్రి అంతా జాగరణ నిర్వహించిన ముస్లింలు శుక్రవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనల అనంతరం జాగరణ ఉపవాస దీక్షలను విరమించారు.


## లైంగిక వేధింపులపై కేసు నమోదు

టి.నరసాపురం: మహిళను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.దుర్గా మహేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తిరుమలదేవిపేట పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన మహిళను అదే గ్రామానికి చెందిన వ్యక్తి కొంతకాలంగా వేధిస్తున్నాడన్నారు. మహిళ ఫిర్యాదు మేరకు నిందితుడిపై లైంగిక వేధింపులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పోలీసు కవాతు

టి.నరసాపురం: మండలంలోని సింగరాయపాలెం, తిరుమలదేవిపేట, బొర్రంపాలెం గ్రామాల్లో పోలీసు బలగాలతో శుక్రవారం సాయంత్రం కవాతు నిర్వహించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జీలుగుమిల్లి సీఐ క్రాంతి కుమార్, ఎస్సై డి.దుర్గామహేశ్వరరావు కోరారు.

## వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నారాయణ మృతి


కొవ్వాసి నారాయణ (ఫైల్)

బుట్టాయగూడెం: వైఎస్సార్ సీపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు, అచ్చియ్యపాలెం సొసైటీ అధ్యక్షుడు కొవ్వాసి నారాయణ (52) శుక్రవారం తెల్లవారుజామున రాజమండ్రిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కొద్దిరోజులుగా ఆయన అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. నారాయణ మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. నారాయణ మృతిపై సంతాపం తెలిపారు. పార్టీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, గగ్గులోతు మోహన్‌రావు, ఉయికే బొజ్జి, గాలి దుర్గారావు సంతాపం తెలిపారు.

## ప్రజా సంక్షేమం ... జగనన్నతోనే సాధ్యం


కె గోకవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు

లింగపాలెం: అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని చింతలపూడి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి, లక్ష్మీపురం, కె గోకవరం, పాశ్యానగరం గ్రామాల్లో విజయరాజు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజయరాజుకు స్థానిక ప్రజలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కె.విజయరాజు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డికి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు. నిస్వార్థంగా సేవచేసే వలంటీర్లకు రాజకీయం అంటగట్టడం ఎంతవరకు సబబు అని టీడీపీని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, జెడ్పీటీసీ వడ్లాని హరినాథ్‌రాజు, రాష్ట్ర లెబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, మండల వైస్ ఎంపీపీ మట్టా సురేష్, పార్టీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్, నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి, పాశ్యానగరం సర్పంచ్‌లు గుర్రాల కృష్ణకుమారి సత్యన్నారాయణ, తొంమంగ్రు మోహనరావు, మండలపు పెద చంటియ్య, మండలపు చిన్న చంటియ్య, మండలపు నరిసింహరావు, ఇనుగంటి సతీష్, కరికినేని రఘు, ఏపూరి సూరిబాబు, కోటగిరి పాపారావు, పొన్నాల అనితమ్మ, నూతలపాటి శ్రీను పాల్గొన్నారు.

## వైభవంగా నూకాలమ్మ వార్షిక జాతర ప్రారంభం


జంగారెడ్డిగూడెంలో నూకాలమ్మ వార్షిక జాతర సందర్భంగా శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నూకాలమ్మవారి 60వ వార్షిక ఉగాది జాతర శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యింది. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు), వెంకట రామలక్ష్మి దంపతులతో కూడిన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కలశ స్థాపనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. కలశ స్థాపన కార్యక్రమంలో ఉభయదారులుగా బంగారు సూర్యనారాయణ, శివలక్ష్మి, వాగ్వాల పుల్లారావు, విజయదుర్గ, గొట్టుముక్కల వంశీకుమార్ రాజు, స్వాతిమణి, పోలుపర్తి రాము, సత్యవతి, పెన్మత్స రాజంరాజు, నాగ లక్ష్మీదేవి, కాకర్ల రామచంద్రబాబు, మాధవి, చిన్ని రామ సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ప్రధానార్చకులు యర్రమిల్లి మనోజ్ శర్మ పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, బాజాభజంత్రీలు, వేద మంత్రాలు, కోలాటం, భజనలు, పాన్పులు, గరగ నృత్యాలతో పసుపు, కుంకుమ, చీర, పుష్ప మాలలుతో కూడిన సంప్రదాయసారెను గ్రామదేవత గంగానమ్మ ఆలయం నుంచి సింహవాహనంపై ఆశీనులై 1008 మంది ముత్తైదువులతో శోభయాత్రగా వెళ్లి నూకాలమ్మకు అందజేశారు. ముందూరు శ్రీయాజ్ఞవల్క రాజాశ్రమ పీఠాధిపతులు, సనాతన భారతీయ ధర్మ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీకృష్ణ చరణానంద భారతీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. శ్రీ కృష్ణ చరణానంద భారతీస్వామిని కమిటీ తరపున రాజాన సారథ్యంలో అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. నూకాంబికా మహిళా సేవా సంఘ సభ్యులు, యువత, ఆలయ కమిటీ, అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సహజ పానీయాలే ఆరోగ్యానికి మేలు

టి.నరసాపురం: సహజ పానీయాలే ఆరోగ్యానికి మేలు అని భూక్యా గోపయ్య, సక్రమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భూక్యా వేణు గోపాల్ నాయక్ అన్నారు. కృష్ణాపురంలో బంజారా బజరంగీ భేరి, భూక్యా గోపయ్య సక్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. జరబల చందా నాయక్‌తో కలిసి భూక్యా గోపయ్య, సక్రమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భూక్యా వేణు గోపాల్ నాయక్ బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. జరభల పూర్ణయ్య, దేశావత్ వెంకట్ ,భూక్యా గాంధీ, సవరం రామదాసు తదితరులు పాల్గొన్నారు.